క్లుప్తంగా

టెన్త్ మూల్యాంకనం పరిశీలన

భువనగిరి రూరల్: మండలంలోని అనాజిపురం గ్రామంలో గల దివ్యాబాల హైస్కూల్‌లో కొనసాగుతున్న 10వ తరగతి వార్షిక పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను సోమవారం కలెక్టర్ హనుమంతు కే.జెండగే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి పొరపాట్లు లేకుండా మూల్యాంకనం నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట డీఈఓ కె.నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు కవి సమ్మేళనం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీమార్కండేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం సాయంత్రం త్రివేణి సాహితీ సంఘం, కెవిటీ స్పోర్ట్స్‌క్లబ్, సూర్య యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు గుంటి దయానంద్ సోమవారం ప్రకటనలో తెలిపారు. కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు.

మహనీయుల జయంతులను జయప్రదం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు

భువనగిరి రూరల్ : మహనీయుల జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. సోమవారం మండలంలోని పెంచికల్‌పహాడ్, రాంచంద్రాపురం, చందుపట్ల, కూనూరు గ్రామాల్లో మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ పాశం శివానంద్, సిలివేరు మధు, ఇటుకల దేవేందర్, ఈరపాక నర్సింహ, బర్రె నరేష్, సిలివేరు యేసు, సుర్పంగ చందు, ఎడమ పెంటయ్య, బుగ్గ దేవేందర్, సిలివేరు నర్సింగ్‌రావు, జంగయ్య, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కప్రాయిపల్లి గ్రామంలో సోమవారం బీజేపీ గ్రామ బూత్‌కమిటీని మండల అధ్యక్షుడు గుండ్ల రాజు, ప్రధానకార్యదర్శి బైరు వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగదేవి జంగయ్య, గోడళ్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనర్సింహ, మక్తాల రాము, ప్రధానకార్యదర్శులుగా మక్తాల వెంకటేశ్, కొంతం కౌశిక్, కార్యదర్శులుగా మక్తాల శశిధర్, కొంతం కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుర్వి శ్రీనివాస్, మక్తాల వెంకటస్వామి, నాయకులు కొంతం వినయ్, విజయ్, లక్ష్మణ్, లంబోధర్, లింగస్వామి, విజయ్, సాయిరాం, శ్రీకాంత్, సుభాష్, శ్రీను పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా రమేష్

వలిగొండ : రామన్నపేట మండలానికి చెందిన మంటి రమేష్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ సోమవారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో జోగు అంజయ్య,స్వరూపం గణేష్, మల్లం వెంకటేశం. బొడిగె. సుదర్శన్,మంటి లింగయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ లక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాగు నీటి సరఫరాలో ఇబ్బందులు ఉంటే మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 6300487155ను సంప్రదించాలన్నారు.

సబ్సిడీ నగదు జమచేయాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : ముద్రరుణాలు తీసుకున్న చేనేత కార్మికులకు 10శాతం సబ్సిడీ డబ్బులు రావడం లేదని వెంటనే విచారణ చేసి అర్హులైన వారికి డబ్బులు జమ చేయాలని కోరుతూ సోమవారం చేనేత జనసమాఖ్య ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఎస్‌బీఐ, కెనరాబ్యాంకు మేనేజర్లను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో చేనేత జన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం, వేశాల మురళి, రాపోలు సత్యనారాయణ, మిర్యాల నాగార్జున, ఏలే శ్రీనివాస్, గజ్జెల రామకృష్ణ, వడ్డేపల్లి విష్ణు, ఈపూరి విష్ణు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

భూదాన్‌పోచంపల్లి : సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలింపించాలని కోరుతూ సోమవారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొండమడుగు నర్సింహ , లింగారెడ్డి, అంజిరెడ్డి, మధు, బుచ్చిరెడ్డి, జ్యోతి, పత్తి భిక్షపతి, భిక్షపతి, బాలమణి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని పల్లెర్ల, లింగరాజుపల్లి, తిమ్మాపురంలో సోమవారం ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, గోవర్ధన్, రాంరెడ్డి, యాదిరెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లిలో సమస్యల తిష్ట

- అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ
- కంకరతేలిన సీసీరోడ్లు
- వెలగని వీధి దీపాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు


ధ్వంసమైన మురుగు కాల్వ


గుంతలమయంగా మారిన రోడ్డు

తుర్కపల్లి: తుర్కపల్లి మండల కేంద్రంలో సమస్యలు తిష్టవేశాయి. మండల కేంద్రంలో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని అంతర్గత రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్న మండల కేంద్రం మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని పలువురు వాపోతున్నారు.

అధ్వానంగా రోడ్లు.. డ్రెయినేజీలు

మండల కేంద్రం నుంచి గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. చిన్నపాటి వర్షానికే రోడ్డుపై నడవలేని పరిస్థితి నెలకొంది. గ్రామంలోని ప్రధాన రోడ్డు నుంచి రామాలయానికి వెళ్లే లింకు రోడ్డు కంకర తేలి నడవడానికి వీలు లేకుండా ఉంది. దీంతో ఈ రోడ్డుగుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లడానికి వృద్ధులు, గర్భిణులు, బాలింతలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు మురికి కాలువలు ధ్వంసమై మురుగు నీరంతా వీధుల్లో పారుతోంది. మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయని మురుగు కాలువలు శుభ్రం చేయడంలో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇందిలా ఉండగా..గ్రామంలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. దీంతో సాయంత్రం ఆరైతే వీధులు అధకారంగా మారుతున్నాయి. వీధులు దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు భయటకు రావడానికి జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



“గ్రామంలోని అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. పదిహేను సంవత్సరాల క్రితం వేసిన సీసీ రోడ్లు కావడంతో కంకర తేలాయి. దీంతో రోడ్లపై నడవలేని పరిస్థితి నెలకొంది. దీంతో రోడ్లపై కాలినడకన వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నాం. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు.

– మడిగె వెంకటస్వామి, తుర్కపల్లి

అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటు చేయాలి



“గ్రామంలోని మురుగు కాల్వలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.దీంతో మురుగు నీరంతా రోడ్లపై పారుతుండడంతో పందులు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. మురికి కాలువలు ఎప్పటికప్పుడు శభ్రం చేయక దుర్వాసన వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– ఆకుల రవీందర్, తుర్కపల్లి

ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలి


రంజాన్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : కులమతాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంజాన్ కిట్లను వారు పంపిణీ చేశారు. అదే విధంగా ఇటీవల మృతిచెందిన పట్టణ కేంద్రానికి చెందిన గజ్జెల శివ కుటుంబానికి రూ. 50వేల ఆర్థికసాయం, ఎస్.లింగోటం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి సమకూర్చిన రెండు బీరువాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. పేదవర్గాలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, లయన్స్ ప్రతినిధులు దాచేపల్లి ప్రకాష్, మొగుదాల రమేష్, గోశిక కరుణాకర్, నాంపల్లి రమేష్, కటకం ప్రశాంత్,ఉప్పు ఆంజనేయులు, బొబ్బిళ్ల మురళి, కాసుల వెంకటేశం, చింతల తిరుమల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆంథోల్ మైసమ్మ దేవాలయంలో పూజలు

మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీ ఆంథోల్ మైసమ్మ దేవాలయంలో సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, పబ్బు రాజుగౌడ్, ఇంద్రసేనారెడ్డి, నర్సింహ గౌడ్, దేవేందర్, సుర్గి శ్రీనివాస్, నల్ల నరేందర్‌రెడ్డి, సాయిరాం, రవి, భార్గవ్ ఉన్నారు.

వాకర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

భువనగిరిటౌన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల వాకర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల వాకర్స్‌ను కలిశారు. ఈ సందర్భంగా కళశాల మైదానాన్ని పరిశీలించారు. జూనియర్ కళాశాల మైదానంలో త్వరలోనే పురపాలక సంఘం విధులతో ఓపెన్ జిమ్, క్రీడాకారులకు ట్రాక్ ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు సందెల బాలరాజ్ ఏదునూరి మల్లేష్ నీలం రమేష్ మరికొండ మల్లేష్ కూరెళ్ళ శ్రీనివాస్ రామకష్ణంరాజు రవీందర్ పిట్టల బాల్ రాజ్ కురెళ్ళ శ్రీనివాస్ కుక్కటపు వెంకటేశ్వర్ శ్రీరామ్ కనకరాజు కలగాని వెంకట్ దుర్గేష్ విజయ్ కుమార్ గడ్డమీద శ్రీను క్రీడాకారులు గోగులోతు సునీల్, శ్రీకాంత్, శ్రవణ్ కుమార్, మరికొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : కాంగ్రెస్‌తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జేపీ గార్డెన్స్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ పాలనలో దేశంలోని అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని ఆరోపించారు. రాహుల్‌గాంధీ జోడోయాత్ర ద్వారా అన్నివర్గాల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. దేశం కోసం అనేక త్యాగాలు చేసిన చరిత్ర సోనియాగాంధీ కుటుంబానికి ఉందన్నారు. బీఆర్ఎస్‌పాలనలో రాష్ట్రం ఎనిమిది లక్షలకోట్ల అప్పులపాలయిందని ఆరోపించారు. కేంద్రంలోనూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో 15ఎంపీ స్థానాలను గెలువడం ఖాయమన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎంపీపీ పూస బాలమణి, నార్మాక్స్ మాజీచైర్మెన్ గంగుల క్రిష్టారెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్, పున్న రమేష్, మేడి రవిచంద్ర, బత్తుల క్రిష్ణగౌడ్, ఎండీ అక్రం, ఏనుగు వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, వనం హర్షిని, మదూరి జ్యోతీ, గోగు పద్మ, ఏనుగు పుష్ప, అనుబంధసంఘాల అధ్యక్షులు గాదె శోభారాణి, బర్ల స్వామి, బండ దామోదర్‌రెడ్డి, పిట్ట రాంరెడ్డి, నక్క యాదయ్య, బండ దామోదర్‌రెడ్డి, సంగిశెట్టి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్


భువనగిరిటౌన్ : ఇఫ్తార్ విందులో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరిలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ముస్లింలతో ఉపవాస దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు పొత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, ఎండీ అవైస్ చిస్తీ. మజహర్, సలావుద్దీన్, సమీర్, అఫ్రోజ్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన వాకిటి జంగారెడ్డి, వాకిటి బాల్‌రెడ్డి సహకారంతో సోమవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పక్కీరు లావణ్యదేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మసీదుకమిటీ అధ్యక్షుడు అక్బర్, ఉపాధ్యక్షుడు అజ్గర్, ఇబ్రహీం, జానీ, రహీం, చాంద్‌పాషా, సమద్, నాయకులు దోసపాటి కృష్ణ, కొయ్యడ బాలరాజు, లింగాల మధు, హరీష్‌రెడ్డి, సుమన్, మల్లేశ్, కాసుల ప్రసాద్, శంకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం పూటే ఉపాధి పనులు చేయించాలి


వంగపల్లిలో కూలీలతో మాట్లాడుతున్న అనితారామచంద్రన్

యాదగిరిగుట్ట రూరల్: పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ఉదయం పూటే ఉపాధి హామీ కూలీలతో పనులు చేయించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్, యాదాద్రి భువనగిరి జిల్లా తాగు నీటి సరఫరా ప్రత్యేక అధికారి అనితారామచంద్రన్ సూచించారు. మండలంలోని వంగపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చెరువు పూడిక తీస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కూలీలకు సరైన సమయంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశంలో కూలీలకు నీడ, మంచినీటి సౌకర్యంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కృష్ణన్, ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపీఓ చంద్రశేఖర్, ఏపీఓ నారాయణ, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు


రామన్నపేట: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

రామన్నపేట : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయని మాజీ ఎంపీ, బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. సోమవారం ఇంద్రపాలనగరం, కొమ్మాయిగూడెం, బోగారం, సిరిపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ వర్గాల ప్రజలను కలిసి కేంద్ర పథకాలను వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ భువనగిరిలో కాషాయజెండా ఎగురడం ఖాయమన్నారు. ఆయనవెంట పార్టీ జిల్లాఅధ్యక్షుడు పాశం భాస్కర్, మండలఅధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, మాదగాని శ్రీనివాస్‌గౌడ్, దాసరి మల్లేశం, పోతంశెట్టి రవిందర్, కర్నాటి ధనుంజయ్,ఎలె చంద్రశేఖర్ తాటిపాముల శివక్రిష్ణ, వనం అంజయ్య, దావనూరి వెంకటేశం, మదూరి ప్రభాకర్‌రావు, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, సుభాష్, సైదులు, సత్యనారాయణపాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలనిబీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గుండ్ల రాజుయాదవ్, బైరు వెంకటేశ్‌గౌడ్, మేకల చొక్కారెడ్డి, గణేశ్, బస్వయ్య, గంజి బస్వలింగం, లింగస్వామి, తండ రమేశ్ పాల్గొన్నారు.

వలిగొండ : బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించుకోవాలి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, కృష్ణ, శ్రీనివాస్, లక్ష్మి, తానీషా గౌడ్, అనిల్ కుమార్ ,లోడే లింగస్వామి గౌడ్, సుధాకర్ గౌడ్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తుర్కపల్లి: కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని చిన్నలక్ష్మాపూర్, వీరారెడ్డిపల్లి, గంధమల్ల, ఎన్‌జీబండల్ గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు శత్రునాయక్ అధ్వర్యంలో లబ్ధిదారు ప్రముఖ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జక్కుల వెంకటేశ్, కనకయ్య, నర్సింహులు, బిక్షపతి, శోభన్‌బాబు, నరేశ్, ప్రశాంత్, బచ్చలి గోపి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శంభులింగేశ్వర స్వామి రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి శ్రీ శంభులింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవ వేడుకలను కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. శివపార్వతుల విగ్రహాలను రథంపై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి మాజీసర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఆలయచైర్మెన్ వనం సత్తయ్య, మొగిలి లింగయ్య, తాటిపాముల స్వామి, గంజి రంగయ్య, రావీటి సతీష్, జువ్వగోని మధు, ఎడ్ల సత్తిరెడ్డి, పోచబోయిన జంగయ్య, గోదుమల సోమయ్య, దేవరకొండ ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

'యాదాద్రి' వ్యయంపై విచారణ జరపాలి

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి కేటాయించి, ఖర్చు చేసిన నిధులపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఆలయ అభివృద్ధి పనుల్లో జరిగిన అక్రమాలు, అవినీతిపై విచారణ జరిపించాలని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక లేఖ ద్వారా కోరారని తెలిపారు. యాదాద్రిలో సరైన నిర్మాణాలు చేపట్టకపోవడంతో వ్యాపారులు, భక్తులకు సరైన సౌకర్యాలు లేకుండా పోయాయని పేర్కొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

భువనగిరిటౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ అన్నారు. సోమవారం పట్టణంలోని దుంపల మల్లారెడ్డి భవన్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలు-కార్మికుల కర్తవ్యాలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారం చేపట్టాక కార్పోరేట్లకు, బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి కార్మికవర్గాన్ని అగాదంలోకి తోసిందన్నారు. మతం పేరుతో మనుషుల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడకుండా అనైక్యతను పెంచి పోషిస్తుందన్నారు. మళ్లీ బీజేపీ ప్రభుత్వం దేశంలో అధికారం చేపడితే భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తుందన్నారు. నిత్యం కార్మికుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను కార్మికులు అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు రఘు పాల్, జె.వెంకటేశ్, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,పోతరాజు జహంగీర్ ర్, ఆదిమూలం నందీశ్వర్, మొరిగాడి రమేష్, బత్తుల దాసు, జిల్లా నాయకులు తూటి వెంకటేష్, సంగీరాజు, శ్రీనివాస్ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధూప, దీప నైవేద్య అర్చకుల వేతనాలు విడుదల చేయాలి


అడ్డగూడూరు : ధూప,దీప నైవేద్య అర్చకుల వేతనా లను వెంటనే విడుదల చేయాలని ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వల్లంభట్ల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు నెలలుగా అర్చకులకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేవాదాయ శాఖ అ ధికారులు స్పందించి వెంటనే అర్చకుల వేతనాల ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, అర్చకులు కార్తికేశర్మ, పాలకుర్తి సీతారామూర్తి శర్మ, కాటోజు వెంకటాచార్యులు పలువురు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

భూసారం పెంపుతో అధిక దిగుబడులు


రైతులకు సూచనలు ఇస్తున్న శ్రీనివాస్

బొమ్మలరామారం : భూసారం పెంపుతో అధిక దిగుబడులు వస్తాయని ఉస్మానియా యూనివర్శిటీ సీనియర్ రీసెర్చ్ ఫెలో కత్తెరసాల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని పంట పొలాల్లో సోమవారం ఆయన భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్శిటీ సీనియర్ రీసెర్చ్ ఫెలో కుమ్మరి నిత్యానందం, రైతులు గుమ్మడి ప్రవీణ్ రెడ్డి, సత్తిరెడ్డి,మల్లా రెడ్డి, కొకుట్ల అంజిరెడ్డి, కృష్ణ, జాగిళ్లపుర బిక్షపతి, సంజీవరెడ్డి, అంజిరెడ్డి, నర్సింహా రెడ్డి, యాదగిరి, అబ్దుల్ సలీం, మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ హెల్త్ డే


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

బీబీనగర్: మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం వరల్డ్ హెల్త్ డేను నిర్వహించారు. విద్యార్థినులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆరోగ్యంపై పలు నాటక ప్రదర్శనలు చేశారు. అనంతరం హెల్త్ క్యాంపును నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ విజయలక్ష్మి, ఎన్సీసీ ఇన్‌చార్జ్ రూప తదితరులు పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో ఉగాది వేడుకలు


భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

భువనగిరి : పట్టణంలోని దేదీప్య హైస్కూల్‌లో సోమవారం ఉగాది పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉగాది పచ్చడి తయారు చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాంటెండెంట్ శేషగిరిరావు, డైరెక్టర్ రంగారావు,రూప, రమ్య, ఉపాధ్యాయులు శంకర్,వీరు, జ్యోతి, హేమలత పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయం, బ్రిలియంట్ స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్‌లు పి. పూర్ణచందర్‌రాజు, తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్‌లు పావని కోటేశ్వరి, పంజాల నర్సయ్య పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణవేణి టాలెంట్‌స్కూల్‌లో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సోమవారం ఉగాది వేడుకలను జరుపుకున్నారు. ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాంటెండెంట్ పాండు, డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపల్ విశ్వనాథం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన పంచాంగం ఆవిష్కరణ

రామన్నపేట : సోమవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో పంచాంగకర్త బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణశాస్త్రి రచించిన శ్రీ క్రోధినామ సంవత్సర జ్ఞానగౌరి పంచాంగాన్ని సోమవారం డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు పురోహితులు పాల్గొన్నారు.

తెలుగు క్యాలెండర్..

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో జ్ఞాన వేదిక-ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన శ్రీ క్రోధి నామ సంవత్సర త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్‌ను సోమవారం మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి భువనగిరి కమిటీ అధ్యక్షుడు సభ్యులు దేవేంద్ర, లతా, ధనలక్ష్మి, రేఖ, ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రభుత్వాస్పత్రి వైద్య సిబ్బందిపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని ప్రభుత్వాస్పత్రిలో వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గట్టు మొగులయ్య సోమవారం జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన పీఏసీఎస్ రిటైర్డ్ ఉద్యోగి పిలువు సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం బాధిత కుటుంబాన్ని యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి పరామర్శించారు అనంతరం రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కవిడె మహేందర్, సిరిగిరి విద్యాసాగర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

గుండాల : అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాకుపాషాబేగం అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ప్రీ స్కూల్ మెటీరియల్ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలోఅంగన్‌వాడీ టీచర్ మహేశ్వరి, తల్లులు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

దేవాలయానికి వాటర్ ఫిల్టర్ బహూకరణ

తుర్కపల్లి: మండలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి గొల్లగూడెం గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త బబ్బూరి బాలరాజు సోమవారం వాటర్ ఫిల్టర్ బహూకరించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అడ్డగూడూరు : వేసవి కాలంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కన్పిస్తే 100కు డయల్ చేయాలన్నారు. విలేజ్ పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఊరికి వెళ్తే ఇంటికి తాళాలు వేసుకోవాలన్నారు. పోలీసులకు, ఇంటి పక్క వారికి సమాచారం ఇవ్వాలన్నారు.

రైలు నుంచి జారిపడిన వ్యక్తికి తీవ్ర గాయాలు

వలిగొండ : రైలు నుంచి జారి పడడంతో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గుంటూరుకు చెందిన పాటిబండ్ల నాగార్జున (23) సికింద్రాబాద్ నుంచి గుంటూరుకు వెళ్తున్న రైలులో ప్రయాణిస్తున్నాడు. వలిగొండ సమీపంలోకి రాగానే ఇతను ప్రమాదవశాత్తు జారి పడడంతో గాయాలయ్యాయి. రైల్వే సిబ్బంది గమనించి అతడిని 108 వాహనంలో భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బైక్ అదుపుతప్పి కిందపడడంతో..

అడ్డగూడూరు : బైక్ అదుపుతప్పి కిందపడడంతో ఒకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు .. మండలంలోని చిర్రగూడూరుకు చెందిన ఉప్పల మహేష్ హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఉగాది పండుగకు బైక్‌పై స్వగ్రామానికి వస్తున్నాడు. మార్గమధ్యలో బొడ్డుగూడెం స్టేజి వద్ద బైక్ అదుపుతప్పి కిందపడడంతో గాయాలయ్యాయి. అతడిని స్థానికులు 108 వాహనంలో భువనగిరి ఆస్పత్రికి తరలించారు.